క్లుప్తంగా

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



ఆర్థిక సాయం పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రైవేటు ఉద్యోగి కుటుంబానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అండగా నిలిచారు. అమీన్‌పూర్ మండలంలోని వడక్‌పల్లి గ్రామానికి చెందిన భిక్షపతి హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల గ్రామ శివారులో నిర్మిస్తున్న వంతెన నిర్మాణం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భిక్షపతి మృతి చెందారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్‌తో చర్చించి మృతుడి కుటుంబానికి రూ. 5లక్షల ఆర్థికసాయం అందించేవిధంగా ఒప్పించారు. ఈ మేరకు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఆర్థికసాయానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధా కర్‌రెడ్డి, సర్పంచ్ లలితామల్లేష్, ఉపసర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, దాయార సర్పంచ్ భాస్కర్‌గౌడ్, జానకంపేట సర్పంచ్ పాండుయాదవ్, సీనియర్ నాయకులు రాజు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదబీమా చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన నర్సింహులు ఇటీవల మృతి చెందారు. మృతుడికి బీఆర్‌ఎస్‌లో క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో ఆయన భార్య సవిత్రమ్మకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బుధవారం రూ.2లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్దలోడి వడ్ల విజయ్‌కుమార్, కంకోల్ మాజీ సర్పంచ్ అమర్‌బాబు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు



పనులను పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రం నుంచి మేదపల్లి గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ఇటీవల మెదపల్లి, ఈదులపల్లి గ్రామస్తులు సోషల్ మీడియా వేదిక ద్వారా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌వు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బుధవారం రహదారి మరమ్మతు పనులు చేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పనులను ఎంపీటీసీలు రజనీప్రియ, సంతోష్‌కుమార్ పాటిల్, విజయేందర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాజ్ బాబా పర్యవేక్షించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పతాంజలి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో పొలిటికల్ సైన్స్(1), జువాలజీ(1), కెమిస్ట్రీ,(1), కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్(2), కామర్స్(1) విభాగాల్లో అతిథి అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో 55శాతం మార్కులు సాధించినవారితో పాటు పీహెచ్‌డీ, నెట్, స్లెట్ చేసిన వారికి, అదేవిధంగా సర్వీస్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అర్హత ధ్రువపత్రాల రెండు సెట్ల జిరాక్స్, ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఈ నెల 25 తేది మంగళవారం ఉదయం 10 గంటలకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ పతాంజలి సూచించారు. ఇతర వివరాలకు 7780541502 ఫోన్‌నంబర్‌ను సంప్రదించాలన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 20 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: ఇటీవల డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత సోమ, మంగళవారంలో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 20 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వాహనదారులను బుధవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 19మందికి ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున జరిమానా, ఒకరికి రూ.3వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి

- ఎమ్మెల్యే మాణిక్‌రావు



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): బీఆర్‌ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి సాధ్యమవుతోందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని గొడిగార్‌పల్లిలో బుధవారం రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఇటీవల ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ఎస్సీ, ఎస్టీ విజెలెన్స్ కమిటీ సభ్యుడు రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి

సంగారెడ్డి టౌన్: గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈ నెల 21న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించేవరకూ ధర్నా కొనసాగిస్తామన్నారు. నాయకులు భిక్షపతి, రాజు, మహేష్ అశోక్, నర్సింలు రాజేష్, మల్లేశం పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెలో భాగంగా బుధవారం ఝరాసంగం పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాలు, దుకాణాల వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు చంద్రన్న, పంచాయతీ ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.



ఝరాసంగంలో భిక్షాటన చేస్తున్న పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు

పనులు అడ్డగింత

మండల కేంద్రమైన ఝరాసంగంలో జేసీబీ సహాయంతో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుండగా సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ ఉద్యోగ కార్మికులు అడ్డుకున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పనులు చేయించొద్దని అధికారులను కోరారు.

చెక్‌పవర్ ఎన్నిక ఏకగ్రీవం

కోహీర్(జహీరాబాద్): కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీ చెక్‌పవర్‌ను 7వ వార్డుసభ్యులు కీజర్ అస్లమ్‌కు అప్పగించారు. డీపీఓ ఉత్తర్వుల మేరకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వాహణ అధికారి లక్ష్మణాచారి సమక్షంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి 18మంది సభ్యులు గాను 16 మంది సభ్యులు హాజరయ్యారు. గ్రామ ఉపసర్పంచ్ చెక్‌పవర్ రద్దు కావడంతో కొత్త సభ్యుడి ఎన్నిక అనివార్యమైంది. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన కీజర్ అస్లంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్ పట్టణ అధ్యక్షుడు వహీద్, మాజీ వైస్ ఎంపీపీ జావెద్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ ఆర్డీఓగా కొమురయ్య

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్డీఓగా మహబూబాబాద్ ఆర్డీఓగా పనిచేస్తున్న కొమురయ్యను బదిలీ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖేడ్ ఆర్డీఓగా నియమితులైన మధుమోహన్ ఇక్కడ విధుల్లో చేరకముందే బదిలీ అయ్యారు. దీంతో తాజాగా బుధవారం చేపట్టిన బదిలీల్లో కొమురయ్యను నారాయణఖేడ్‌కు నియమించారు.

విద్యుదాఘాతంతో గేదె మృత్యువాత

హత్నూర (సంగారెడ్డి): విద్యుదాఘాతంతో గేదె మృత్యువాత పడిన సంఘటన మండల పరిధిలోని బొక్కలగూడెం గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాల గోపాల్‌కు చెందిన గేదెలు ఎప్పటిలాగే మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ వైరు తగలడంతో అక్కడికక్కడే గేదె మృతి చెందింది. గేదె విలువ రూ.30వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

రెయిన్‌కోట్లు పంపిణీ



మున్సిపల్ కార్మికులతో అధికారులు

నారాయణఖేడ్: మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ రెయిన్‌కోట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొకుండా రెయిన్‌కోట్‌లను అందజేసినట్టు తెలిపారు. అనంతరం కార్మికులతో కలిసి అల్పాహారం భుజించారు.

‘తపస్’ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

జహీరాబాద్: విద్య, ఉపాధ్యాయ రంగాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం(తపస్) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని రంజోల్, హుగ్గెల్లి, భరత్‌నగర్, పస్తాపూర్, దిడిగి, కొత్తూర్(బి), బుర్దిపాడు, బూచనెల్లి ప్రభుత్వ పాఠశాలల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. 317జీఓ ద్వారా ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో ఉద్యమ కార్యాచరణ ప్రకటించినట్టు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బస్వరాజ్, నర్సింహారెడ్డి, శ్రీపాల్, శ్రీకాంత్, అంజయ్య, ఈశ్వర్, మోహన్‌రెడ్డి, జైపాల్, సిద్దన్న, మల్లయ్యస్వామి పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం (తపస్) రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు సంతకాల సేకరణకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆ సంఘం ఖేడ్ మండల ఉపాధ్యక్షులు పీజీ సామెల్, ప్రధాన కార్యదర్శి తన్‌సింగ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగాపూర్, మాద్వార్, లింగనాయక్‌పల్లి, జూకల్ తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సంతకాలను సేకరించారు.

పటాన్‌చెరు ఎస్‌ఐగా నాగేశ్వర్‌రావు



ఎస్‌ఐ నాగేశ్వర్‌రావు



ఎస్‌ఐ సుభాష్

పటాన్‌చెరు టౌన్: సంగారెడ్డి ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావు బుధవారం పటాన్‌చెరు ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ రామనాయుడు బదిలీపై హద్నూర్ వెళ్లగా మరో ఎస్‌ఐ ప్రసాద్‌రావు పటాన్‌చెరు నుంచి బదిలీపై జహీరాబాద్ రూరల్ పోలీసుస్టేషన్‌కు వెళ్లారు.

జహీరాబాద్ టౌన్: మండలంలోని చిరాగ్‌పల్లి ఎస్‌ఐగా నరేష్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఎస్‌ఐగా ఉన్న కాశీనాథ్ పదోన్నతి వెళ్లడంతో ఆయన స్థానంలో నరేష్ బదిలీపై వచ్చారు. పదోన్నతిపై వెళ్తున్న కాశీనాథ్‌ను పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు.

హత్నూర ఎస్‌ఐగా సుభాష్

హత్నూర(సంగారెడ్డి): హత్నూర ఎస్‌ఐగా సుభాష్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఇంతకుముందు ఎస్‌ఐగా పనిచేసిన లక్ష్మారెడ్డి బదిలీపై గుమ్మడిదలకు వెళ్లారు. అమీన్పూర్ నుంచి బదిలీపై వచ్చిన సుభాష్ హత్నూర ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకున్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు హేయం

- జీకాట్ ఎండీ ఢిల్లీ వసంత్



మాట్లాడుతున్న ఢిల్లీ వసంత్

జహీరాబాద్ టౌన్: మంత్రి హరీశ్‌రావుపై అఖిలపక్ష నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమని జీకాట్ ఎండీ, బీఆర్‌ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్ ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రైడెంట్ కర్మాగార యాజమాన్యంతో మంత్రి హరీశ్‌రావు కుమ్మక్కై చెరకు రైతుల పొట్టకొట్టాలని చూస్తున్నారని మాట్లాడటం సరైంది కాదన్నారు. ఈ ఏడాది క్రషింగ్‌కు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇటీవల మంత్రి హరీశ్‌రావు యాజమాన్యంతో చర్చలు జరిపారని గుర్తు చేశారు. పెండింగ్‌లోని చెరకు బిల్లులు గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో కలిసి భరోసా ఇచ్చారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం యాజమాన్యంతో చర్చలు జరిపి రూ.మూడున్నర కోట్లను అందించిందని, మిగతా బకాయిలు కూడా త్వరలోనే చెల్లిస్తుందని వివరించారు. ఇప్పటికైనా అఖిలపక్ష నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు జనార్దన్, యాసిర్‌ఖాన్, దత్తాత్రి, మహిపాల్‌యాదవ్, అప్పం శ్రీకాంత్, విశాల్ గోడ్కే, అశోక్‌పాటిల్, దశరథ్, దినేష్, నాగేశ్‌యాదవ్, కిషన్ రాథోడ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన



మాట్లాడుతున్న తహసీల్దార్ పరమేశం

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎల్‌ఓ, బీఎల్‌ఓ సూపర్‌వేజర్‌లకు ఓటర్ జాబితాపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పరమేశం మాట్లాడుతూ ఫామ్ 6 కొత్త ఓటర్ నమోదు, 6(ఏ)ఎన్‌ఆర్‌ఐ,6 (బీ)ఆధార్‌లింక్, ఫామ్ 7 డిలిషన్, ఫామ్ 8 తప్పుల సవరణ ఏవిధంగా చేయాలి అనే అంశాలపై బీఎల్‌ఓలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీలార్ సంతోష్‌కుమార్, మాస్టర్ ట్రేనర్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితాలు రూపొందించాలి

నారాయణఖేడ్: తప్పులు లేని ఓటరు జాబితాలను రూపొందించాలని జిల్లా ట్రేనర్ రాజు బీఎల్వోలకు సూచించారు. మండల పరిధిలోని జూకల్ శివారులోని కన్వెన్షన్‌హాల్‌లో బుధవారం మండల పరిధిలోని బీఎల్వోలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ట్రైనర్ మన్మథ కిషోర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ అనుదీప్, ఆర్‌ఐ మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఓటరు నమోదును పూర్తి చేయాలి

జిన్నారం(పటాన్‌చెరు): ఓటరు నమోదు త్వరగా పూర్తి చేయాలని తహశీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్ అన్నారు. జిన్నారంలో బీఎల్‌ఓలతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుపై చర్చించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలపై నిర్లక్ష్యం తగదు

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి



సదాశివపేట పట్టణంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

సదాశివపేట(సంగారెడ్డి): ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పీఆర్‌సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని నందికంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సదాశివపేట పట్టణంలోని గవర్నమెంట్ న్యూహైస్కూల్, రవీంద్రమోడల్ ఉన్నత పాఠశాల వరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీ జిల్లా నాయకులు సాయిలు, సాయితేజ, చందర్‌రాథోడ్, కేశవరావు, విజయానంద్, సింహాచలం, విజయలక్ష్మి, మాదవి, బలరాం, స్వామి, సాగర్, మమత పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): ఉపాధ్యాయులకు ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి పోతిరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు సాయిలు, రామచందర్, సాయితేజ, చందర్ రాథోడ్, విజయానంద్, విజయలక్ష్మి, మాధవి, సింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజితలీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీలం మధుకు సన్మానం



నీలం మధును సన్మానిస్తున్న యువకులు

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని చిట్కుల్ గ్రామం వడ్డెర కాలనీలో బుధవారం నిర్వహించిన బోనాల పండగకు నీలం మధు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఫలహారం బండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నీలం మధును ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు వెంకటేశ్, రాజ్‌కుమార్, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో తప్పని ఇబ్బందులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని లింగంపల్లి చౌరస్తా సమీపంలో రోడ్డుపై భారీగా వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్ నుంచి గోపన్‌పల్లి తండాకు వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో బుధవారం స్కూల్ బస్సులు బురదలో దిగబడ్డాయి. అధికారులు స్పందించి రోడ్లపై వర్షం నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ రోడ్డులో బురదలో దిగబడిన స్కూల్ బస్సు

సంక్షిప్త వార్తలు

◆ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తుల స్వీకరణ

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణ, మండల పరిధిలోని యువత ఉచిత డ్రైవింగ్ లైసెన్సుకు దరఖాస్తులను పట్టణంలోని రాష్ట్ర హ్యాండ్ల్యూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణను చింతా ప్రభాకర్ కుమారుడు బీఆర్‌ఎస్ నాయకుడు చింతా సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువత తమ ఆధార్ కార్డు, రెండు పాస్‌ఫొటోలు, పాన్‌కార్డు, ఓటర్ ఐడీ, పదో తరగతి సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీహరి, సలావుద్దీన్, యువత పట్టణ అధ్యక్షుడు బీట్ల ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు చింతా సాయినాథ్, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

◆ ఎడ్యుకేషన్ కిట్స్ పంపిణీ

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్కర్ హనీ ఇన్ ఇండియా సహకారంతో మెడ్విన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు విద్యార్థులకు బుధవారం ఎడ్యుకేషన్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. సీడబ్ల్యూసీ మెంబర్ వెంకటేశం, హెచ్‌ఎం గీతారాణి, ఎస్‌ఎంసీ చైర్మన్ కోఆర్డినేటర్ మహజీబ్ పాల్గొన్నారు.

◆ సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

ఝరాసంగం(జహీరాబాద్): ఈ నెల 29న సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. తహసీల్దార్ రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అమృత్, నాయకులు పాల్గొన్నారు.

◆ పాఠ్యపుస్తకాల పంపిణీ

జహీరాబాద్ టౌన్: మండల పరిధిలోని మల్‌చెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నాన్‌శాలీ బుధవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసిరామ్ రాథోడ్, రాజు, అబ్దుల్ సమీ, నాజీమ సుల్తానా, అనిత, పుష్పలత, అర్చన, సుజాత్‌అలీ, హీరాలాల్ చవాన్, శ్రీనివాస్, ఉమాదేవి, శ్రీనివాస్, అబ్దుల్ జలీల్, సత్యనారాయణ, మోహన్, సంజీవ్, నర్సింహారెడ్డి, లలిత, పద్మమ్మ పాల్గొన్నారు.

◆ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రామాయంపేట బీజేపీ నగర కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలోని ఏబీవీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి వచ్చేనెల ఆగస్టు 1న సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగసభకు విద్యార్థులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశాంక్, నిఖిల్, పాండు, వెంకట్ పాల్గొన్నారు.

◆ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

పటాన్‌చెరు: భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేయాలన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

పట్టణానికి చెందిన గంగానాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ద్వారా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.లక్ష విలువ చేసే ఎల్‌ఓసీ బుధవారం గంగానాయక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, జనార్దన్, శివరాజ్ పాల్గొన్నారు.

◆ పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

వట్‌పల్లి(అందోల్): పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అల్మాయిపేటకు చెందిన నాగిరెడ్డి దశరథ్‌రెడ్డికి మంజూరైన రూ.1.5లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

నారాయణఖేడ్: మండల పరిధిలోని హంగిర్గా(కే) గ్రామానికి చెందిన అమలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.16వేల చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు రోషన్‌రెడ్డి బాధితురాలి భర్త బాబురావుకు అందజేశారు.

◆ ఆర్థిక సాయం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థినికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి బుధవారం రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామచంద్రాపురం పట్టణంలో నివసించే డీసీఎం డ్రైవర్ సాబెర్ పేదరికంతో బాధపడుతుండటంతో ఆయన కుమార్తె కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థికసాయం అందజేసినట్టు తెలిపారు.

◆ ఎస్‌ఐ వినయ్‌కుమార్‌కు సన్మానం

జహీరాబాద్ టౌన్: బదిలీపై వెళ్తున్న హద్నూర్ ఎస్‌ఐ వినయ్‌కుమార్‌ను బుధవారం రాత్రి ముదిరాజ్ సంఘం నాయకులు జహీరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ సంఘం జహీరాబాద్ అధ్యక్షుడు బరూర్ దత్తాత్రి, పీఆర్‌టీయూ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు సురేందర్ పాల్గొన్నారు.

◆ ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత

నారాయణఖేడ్: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్ అన్నారు. పట్టణంలోని మహతి జ్యోతిష్యాలయంలో గురురాజ్‌శర్మ ఆధ్వర్యంలో పురుషోత్తమమాసం పురస్కరించుకొని నిర్వహిస్తున్న చండీయాగంలో బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

◆ గెస్టు లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 సంవత్సరానికి గాను గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అస్లాం ఫారూఖీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఇంగ్లిష్-1, కామర్స్(ఇంగ్లిష్ మీడియం)-1, హిస్టరీ(తెలుగు)-1, ఉర్దూ-1, కెమిస్ట్రీ(ఉర్దూ మీడియం)-1, బోటనీ(ఉర్దూ మీడియం)-1, జూలోజీ(ఉర్దూ మీడియం)-1, కామర్స్(ఉర్దూ మీడియం)-1, కంప్యూటర్ (ఇంగ్లీష్ మీడియం-2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పీజీలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం, ఇతరులకు 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లతో ఈనెల 21లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూ తేది, స్థలం ఫోన్‌లో సమాచారం ఇస్తామని పేర్కొన్నారు.